4వ భారత్–వియత్నాం భద్రతా చర్చలు (16 అక్టోబర్, 2026)

4వ భారత్-వియత్నాం భద్రతా చర్చలు 2026 అక్టోబర్, 16న న్యూఢిల్లీలో జరిగాయి. భారతదేశ ఉప జాతీయ భద్రతా సలహాదారు పవన్ కపూర్, వియత్నాం ప్రజా భద్రతా శాఖ ఉప మంత్రి, సీనియర్ లెఫ్టినెంట్ జనరల్ ఫామ్ థే తుంగ్ సంయుక్తంగా ఈ చర్చలకు అధ్యక్షత వహించారు.

2. ఆర్థిక సెక్యూరిటీ, సముద్ర సంబంధాలు, ఉగ్రవాద నిరోధం, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు మరియు సైబర్ భద్రతను కవర్ చేస్తూ రెండు దేశాల మధ్య కొనసాగుతున్న సహకారం గురించి ఇరుపక్షాలు సమగ్ర సమీక్షను చేపట్టాయి. వారు ప్రాంతీయ మరియు ప్రపంచ భద్రతా వాతావరణంపై కూడా అభిప్రాయాలను పంచుకున్నారు మరియు పరస్పర ఆసక్తి ఉన్న సమస్యలపై సన్నిహిత సహకారానికి వారి నిబద్ధతను పునరుద్ఘాటించారు.

3. భారతదేశ జాతీయ భద్రతా మండలి సచివాలయం, వియత్నాం ప్రజా భద్రతా మంత్రిత్వ శాఖల మధ్య 2016లో కుదిరిన సహకార అవగాహన ఒప్పందం ప్రకారం భారత్–వియత్నాం భద్రతా చర్చలు రెండేళ్లకోసారి నిర్వహించబడతాయి.

న్యూఢిల్లీ

16 అక్టోబర్, 2026